నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
2 జనవరి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# సంక్షేమానికే సీఎం జగన్ అధిక ప్రాధాన్యత

**పొన్నూరులో నూతన పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య**
**పెన్షన్ల పెంపు పంపిణీ పెద్ద సంక్షేమ కార్యక్రమం**



**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

సంక్షేమ పథకాల అమలుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం పొన్నూరులో రూ. 3000 పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక, నూతనంగా మంజూరు వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం తొలి రోజు అవనరవైన వారికి ఆర్థిక సహాయం అందించే పెన్షన్ ను పెంపుదల చేసి అందించే కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లతో కలిపి 2,65,196 మంది కుటుంబాలకు ప్రతి నెల రూ.78.31 కోట్లు పంపిణీ చేసే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమన్నారు. అర్హత ఉన్నవారికి వాలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి వారితో దరఖాస్తు చేయించి , మంజూరు అయ్యేలా చేయటం జరుగుతుందని, ప్రతి ఆరు 3లో...



# కొత్త సంవత్సర వేళ గిరిజనుల చేతికి పట్టాలు: కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

**నేటి దినపత్రిక సూర్య, విజయవాడ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో గిరిజనుల సంక్షేమానికి కృషిచేస్తోందని.. గిరిజనులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో కలెక్టర్ ఢిల్లీరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, రెడ్డిగూడెం మండలం, అన్నారావు పేటకు చెందిన ఎనిమిది మంది గిరిజనులకు 11.44 ఎకరాలకు సంబంధించి ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు అందజేశారు. అదే విధంగా విజయవాడ రూరల్ మండలం, కొత్తూరు తాడేపల్లి 13 యానాదీ కుటుంబాలకు గృహ నిర్మాణం సహాయం కింద రూ. 8,19,000 మెగా చెక్‌ను అందజేశారు. రెడ్డిగూడెం, ఎ.కొండూరు మండలాలకు చెందిన 77 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూర్చే బోర్‌వెల్స్ విద్యుదీకరణకు 3లో...

# కూరలు వండలేం..!!

- పెరిగిన ధరలతో వంటింటి బడ్జెట్ భారం
- బియ్యం పిరిమాయే.. గుడ్లు తినలేం
- ఇక్కట్ల పాలవుతున్న వినియోగదారులు
- నిప్పవుతున్న ఉప్పు, పప్పు ధరలు
- ఈ ధరలు కట్టడి చేసేదెవరు?



కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో మార్కెట్‌కి వెళ్తే వినియోగదారుడి జేబులు ఖాళీ అవుతున్నాయి. దీంతో కూరలు వండలేని పరిస్థితి దాపురించింది. ఏం కొనగలం.. ఏం తినగలం అంటూ సామాన్య ప్రజానీకం వాపోతోంది. ఎన్నడూ లేనివిధంగా బియ్యం ధర మండిపోతోంది. మరో పక్క గుడ్ల ధర చూసి గుడ్లు తేలేసే పరిస్థితి ఏర్పడింది. ఉప్పు, పప్పు, నూనె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ పరిస్థితి సామాన్యులకు మింగుడు పడటం లేదు. పెరిగిన కూరగాయల ధరతో అన్నం ముద్ద గొంతు దిగటం లేదు. అనేకమంది పేదలు మెతుకులు తిని, సాంబారు తాగి కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక ధర అయినా మార్కెట్‌కి వెళ్లి కేజీ కూరగాయలు కొంటే అక్కడ వ్యాపారం తూకంలో మోసాలు చేస్తూ ఎడాపెడా వాయించేస్తున్నారు.



**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

పెరిగిన కూరగాయల ధరలతో అన్నం ముద్ద దిగడం లేదు. వంటింటి లో ఫైలు వేగడం లేదు. కూరలు ఉడకడం లేదు. పేద, మధ్య తరగతి ఇళ్లల్లో పచ్చడి, చారు నీళ్లతోనే కడుపు నింపుకుంటున్నారు. కార్తీక మాసంలో సైతం లేని విధంగా ధరలు మండిపో తుండటంతో ప్రజలు గగ్గోలు పెడుతు న్నాయి. కిలో రూ.20 నుంచి రూ .60 వరకు పలికే కూరగాయలు గడిచిన నాలుగు వారం రోజులుగా రూ.60 నుంచి రూ.100 వరకు పలుకుతు న్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో ధరలు ఇలా ఉంటే.. రిటైల్‌గా ఎలా అమ్మాలో అర్థం కావడం లేదని కూరగాయల వ్యాపారస్తులు చెబుతున్నారు. సహ జంగా ఏటా కార్తీక మాసంలో వీటి ధరలు హెచ్చుగా ఉంటాయి. ఎందు కంటే చాలా మంది ఈ మాసంలో పూజలు, వ్రతాలు చేస్తుండడం, అయ్యప్ప మాలలు, భవానీ దీక్షలు చేపట్టడంతో అందరూ శాకాహారమే తీసుకుంటారు. కాబట్టి ధరలు హెచ్చుగా ఉంటాయి. అయితే ఈసారి కార్తీక మాసం ముగిసిన తర్వాత వీటి ధరలు మరింత పెరగడం సామా న్యులకు ఇబ్బందిగా మారింది. పలు చోట్ల మిచౌంగ్ తుఫానుతో కూరగా యల పంటలు దెబ్బతినడమే ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారు లు చెబుతున్నారు. ఈ ధరలు సామా న్య, మధ్యతరగతి నెలవారీ బడ్జెట్‌ను తారుమారు 3లో...

# సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని కలిసి పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి : లక్ష్మి శివ జ్యోతి



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర అదనపు కమిషనర్ లక్ష్మీ శివజ్యోతి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి స్పందన నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి జగనన్నకు చెబుదాం, స్పందనకు అందే ఫిర్యాదులను భాధ్యతతో పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలని, విభాగాల వారిగా జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంకై ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సమస్య పరిష్కారంకు ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు విభాగాల వారిగా తమ సచివాలయం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలన్నారు. స్పందన అర్జీల అప్ డేట్స్ ని ప్రత్యేకంగా విభాగాధిపతులతో ఏర్పాటు చేసిన గ్రూప్ లో పోస్ట్ చేసి, పరిష్కారాల పై సమీక్షా చేస్తామన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డ్ సచివాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాస్, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఏసిపిలు, ఈఈలు, ఆర్ఓ లు , యస్.యస్ లు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

## జి డి సి సి బ్యాంకులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగరం బ్రాడీపేట గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో (జి డి సి సి) సోమవారం నూతన సంవత్సరం 2024 వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ చైర్మన్ ఆర్. సితారామాంజనేయులు(లాలుపురం రాము) ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ఖాతాదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారంతో బ్యాంకును లాభాల బాటలో నడిపిస్తున్నట్లు రాము వివరించారు. కార్యక్రమంలో సీఈవో కృష్ణవేణి, బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



గుంటూరు రూరల్ ,మేజర్ న్యూస్: యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని పత్తిపాడు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బూర్ల రామాంజనేయులు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస యాదవ్ కోరారు. గుంటూరు మండలం వెంగళయపాలెం గ్రామంలో కోనేరు కింగ్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరిగాయి. ముగింపు వేడుకలకు టిడిపి, జనసేన నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డ్రాగన్ ఎక్సెల్, కోనేరు కింగ్స్ నల్లపాడు జట్లు పోటీల్లో తలపడ్డాయి. డ్రాగన్ ఎక్సెల్ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, కొర్రపాటి నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నేత నసీర్ ఆధ్వర్యంలో గుంటూరులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .గుంటూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమం లో జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దాసరి రాజా మాస్టర్ చిట్టీ బాబు , టీడీపీ నాయకులు దామోదర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో అనేక రకాలుగా కష్టనష్టాలు సుఖసంతోషాలు అన్నిటిని మరిచిపోయి రాబోయేటువంటి సంవత్సరకాలం మనందరికి కూడా మంచి జరగాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని రాష్ట్ర ప్రజల సంకల్పం అయినటువంటి చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని చెప్పి మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరు కూడా కోరుకోవాలని చంద్రబాబు నాయుడు గారికి అలాగే గుంటూరు తూర్పు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మీ మొహమ్మద్ నసీర్ ని నన్ను ప్రతి ఒక్కరు కూడా ఆదరించి రాబోయేటువంటి 2024 సార్వత్రిక ఎన్నికల్లో మీరందరూ కూడా నాకు అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానని తెలుగుదేశం పార్టీ విజయం కోసం మనందరం కూడా 2024 సంవత్సరంలో కలిసికట్టుగా పనిచేయాలనీ రాబోయేటువంటి తరాలకు ఆదర్శ నాయకుడైనటువంటి చంద్రబాబు నాయుడు గారికి భవంతుడు ఈ సంవత్సరం అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరు కూడా ప్రార్థించాలని గుంటూరు నగర ప్రజలందరికి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# గడువులోగా అర్జీలను పరిష్కరించండి : వేణుగోపాల్ రెడ్డి ఆదేశం




గుంటూరు, మేజర్ న్యూస్ : తమ సమస్యల పరిష్కారానికి స్పందనలో ప్రజలు అందించిన ఫిర్యాదులను గుణాత్మకంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్ర రావు, ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 65 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ , మెప్మా , హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్ , వెంకటనారాయణ, వేణుగోపాల్ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధ నరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డిఈఓ శైలజ, డి ఎస్ ఓ కోమలి పద్మ , బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ ఉచితంగా ప్రింటింగ్ ఇస్తాం




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయలో ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్ల సమావేశం సోమవారం జరిగినది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మత్తయ్య మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ లేదా యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాణ్ ద్వారా ప్రతి ఒక్క పెన్షనర్ కు ఉచితంగా ప్రింట్ తీసి ఇస్తామని చెప్పారు., ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పెన్షనర్స్ వచ్చేటప్పుడుఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింకు కాబడిన మొబైల్ ఫోన్ తీసుకురావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తయ్య తెలిపారు. ఈ క్రింది నెంబర్ లకు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోవాలని తెలిపారు మొబైల్ నెంబర్ 94920 79160, 9885132656 ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ హనుమంతరావు , జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు , జిల్లా కోశాధికారి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సామంత రాజులుగా ఎమ్మెల్యేలు : విశ్రాంత ఐఏఎస్ అధికారి డి చక్రపాణి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యేలు బ్యూరోక్రాట్ లపై పెత్తనం చేస్తూ సామంత రాజులుగా వ్యవహరిస్తున్నారని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి పేర్కొన్నారు .ఈనెల 1వ తేదీ సోమవారం జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో బ్యూరోక్రసీ నాడు-నేడు అనే అంశంపై జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ఈ సమావేశానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు .విశ్రాంత ఐఏఎస్ అధికారి డి .చక్రపాణి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఐఏఎస్ అధికారులు మంచి పోస్టింగుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు చుట్టూ తిరుగుతూ రాజ్యాంగబద్ధమైన తమ పదవుల గౌరవాన్ని దిగదారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక అధికార పార్టీ శాసనసభ్యులు ప్రమేయం లేకుండా పోస్టింగులు, బదిలీలు జరగడం లేదన్నారు. స్థూల జాతీయ ఉత్పత్తి పెరుగుతున్న కొలది అసమానతలు కూడా పెరుగుతున్నాయని చక్రపాణి వివరించారు .ప్రభుత్వ జీవోలు రహస్యంగా ఉంచటం వలన పాలనలో పారదర్శకత లోపిస్తుందని ,అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 150 మంది ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ లాంటి బ్యూరోక్రాట్ల నియామకం జరుగుతుందని మరో వెయ్యి మంది కేంద్ర సర్వీసులో ఏటా చేరుతున్నారని ఆయన వివరించారు. స్థానిక ప్రభుత్వాలలో చట్టసభల సభ్యుల పాత్రను లేకుండా చేయాలని చక్రపాణి సూచించారు.. ఎస్ .ఆర్ శంకరన్, రాజామణి ,యు. వి రాఘవేంద్రరావు, యుగంధర్, బిపిఆర్ విట్టల్ లాంటి నిస్వార్థపరులైన ప్రజల మన్నలను పొందిన అధికారులు నేడు కనిపించడం లేదన్నారు. సమాజం మంచి పని చేసే వారిని గుర్తించి సత్కరించాలని కోరారు. జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ శాసన వ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థను లోబరుచుకొని అక్రమాలు, అవినీతికి పాల్పడుతుం దని తెలిపారు .వాలంటీర్ నుండి చీఫ్ సెక్రటరీ వరకు అధికార పార్టీ నేతల కనుసనల్లో నడుచు కుంటూ ఉండటం వల్ల ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన, రాజ్యాంగబద్ధ పాలన ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కన్వీనర్ డాక్టర్ పిసి సాయిబాబు, మానవత చైర్మన్ పావులూరి రమేష్ ,జాతీయ పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు ,దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

# కొత్త సంవత్సర వేళ గిరిజనుల చేతికి పట్టాలు: కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**మొదటి పేజీ తరువాయి** సహాయం కింద రూ. 6.70 లక్షల మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఇటీవల ప్రత్యేక కమిటీలో ఆమోదం పొందిన మేరకు గిరిజనులకు పట్టాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద సొంతింటి కలను సాకారం చేస్తోందని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయించి గృహ ప్రవేశాలు చేయించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఒక్కో యూనిట్‌కు ప్రభుత్వం అందించే రూ. 1,80,000కు అదనంగా.. గిరిజనుల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని అదనపు సహాయం అందిస్తున్నట్లు వివరించారు. రెడ్డిగూడెం మండలం, ఎ.కొండూరుకు చెందిన 77 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూర్చే 10 బోర్‌వెల్స్ విద్యుదీకరణకు సహాయం కింద రూ. 6.70 లక్షలు అందించడం వల్ల ఆ కుటుంబాల్లో కొత్త వెలుగులు రానున్నాయని పేర్కొన్నారు. సాగుకు అవసరమైన నీరు లభించడం వల్ల వారి వ్యవసాయం అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశముందన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములైన గిరిజన సంక్షేమ శాఖకు, వాసవీ మహిళా మండలి (వీఎంఎం), నాబార్డుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు.

# సంక్షేమానికే సీఎం జగన్ అధిక ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి** నెలలకు ఒకసారి జనవరిలో, జులైలో మంజూరు చేసిన పెన్షన్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జనవరిలో జిల్లాలో నూతనంగా 3773 పెన్షన్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న పేదలకు అందిస్తున్న నగదును వైద్య అవసరాలకు ఖర్చు చేయకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, మండలానికి రెండు పీహెచ్సీ లతో పాటు అన్ని పోస్టులను భర్తీ చేసి ఫ్యామిలీ డాక్టరు కాన్సెప్ట్, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి ముంగిటకే ఉచితంగా వైద్యం అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో 45 రోజుల పాటు నిర్వహించి ప్రతి గ్రామంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో, అవసరమైన మందులతో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయటం జరిగిందని, అవసరమైన వారికి మెరుగైన వైద్యసేవల కోసం పెద్ద ఆసుపత్రులకు పంపించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందించటం జరిగిందన్నారు. పేదలకు కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ లో 3250 చికిత్సలను చేర్చటంతో పాటు వైద్య ఖర్చులను రూ.25 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. ప్రజలకు వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా అందించే ఉచిత వైద్యంపై అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పరిపాలనను గ్రామస్థాయికి తీసుకువచ్చి, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు అందించేందుకు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రీ సర్వే కోసం పెద్ద ఎత్తున జరుగుతుందని, పూర్తి స్థాయిలో హద్దురాళ్ళు ఏర్పాటు చేసి భూ వివాదాలు లేకుండా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున జరుగుతున్న అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు.

పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివక్షత లేకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వార ఇంటి ముంగిటకే వచ్చి సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తున్నరన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన అన్ని హామీలు అమల్లో భాగంగా వైఎస్సార్ పెన్షన్ కానుక ను జనవరి నుంచి రూ.3000 కు పెంచటం జరిగిందన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో సుమారు 80,000 కుటుంబాలు ఉంటే వీటిలో 35,000 కుటుంబాలకు పెన్షన్ అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో మెక్కుబడిగా 31 లక్షలు మాత్రమే పెన్షన్లు ఇచ్చారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించటం వలన ప్రస్తుతం 68 లక్షల పెన్షన్లు రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యంకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యాకానుక ద్వారా ఉచిత విద్యను అందించటంతో పాటు నాడు నేడు ద్వారా పాఠశాలలో మౌలిక సౌకర్యాలను తీర్చిదిద్దటంతో పాటు, ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఏఎన్ఎం, ఆషా వర్కర్ , వాలంటీరు ఇంటి వద్దకే వెళ్ళి వైద్యపరీక్షలు చేయటంతో పాటు, గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాల్లో అవసరమైన వైద్య చికిత్సలు అందించి, మందులు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని మార్పులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసి చూపిస్తున్నా ప్రతిపక్షాలు కావలనే బురద జల్లుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3000 నగదు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సందేశాన్ని లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకట శివ రామిరెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, పశుసంవర్ధక శాఖ జెడీఏ జెపీ వెంకటేశ్వర్లు, పొన్నూరు కమిషనరు నయిమ్ అహ్మద్, తహశీల్దారు శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పీటీసీ రమేష్, ఎంపీపీ పద్మలీలా, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు సైపుల్లా, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు పొద్దులూరి రంగారావు, ఎఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు లబ్దిదారులు పాల్గొన్నారు.

# కూరలు వండలేం..!!

**మొదటి పేజీ తరువాయి** చేస్తున్నాయి. ఇక కర్రీ పాయింట్‌లలో అయితే పది నుంచి పదిహేను రూపాయలకు దొరికే కూర పాతికకు పెంచేశారు. బహిరంగ మార్కెట్ కంటే రైతుబజారులో ధరలు కాస్త తక్కువగా ఉన్నాయి. చిక్కుడు కాయలు కిలో రూ.90 నుంచి 120, చేమ దుంపలు 56, బీట్ రూట్, కీరదోస 40, కంద 60, గోరు చిక్కుడు 55, బెండ కాయలు 50, కాకర కాయలు 60, వంకాయలు రూ.50 నుంచి రూ.60, టమోటో రూ.25, క్యారెట్ రూ. 60, బంగాళా దుం పలు రూ.30, బీరకాయలు రూ.44 నుంచి రూ. 60, కాప్సికమ్, ఫ్రెంచ్ బీన్స్ రూ.70, చిలకడ దుంపలు రూ.40, అల్లం రూ.130కి విక్రయిస్తున్నారు. పెద్ద ఉల్లిపాయ ధర తగ్గినా వెల్లుల్లి ధర విపరీతంగా పెరిగింది. మార్కెట్లో వ్యాపారులు కిలో రూ.400 అమ్ముతోంది. పెరిగిన కూరగాయల ధరలతో వంట వండాలంటే ఆర్థిక భారమవుతోంది. ఎన్నడూ లేని విధంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. చిక్కుడు కాయలు కొనలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ ధరలు నియంత్రించటానికి చర్యలు తీసుకోవాలి. పెరిగిన ధరలతో కూరగాయలు కొనాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. అరకేజీ కొనే మేం ఇప్పుడు పావు కేజీతో సరిపెడుతున్నాం. కూరగాయలు లేనిదే వంట ఎలా చేయగలం.. ధరలు తగ్గించటానికి కృషి చేయాలి.



**బియ్యం పిరమాయే.?**

మునుపెన్నడూ లేని ధరలతో సామాన్యులు బియ్యం కొనలేక పస్తులుండే పరిస్థితులు తలెత్తాయి. దీంతో సామాన్యుడు విలవిలలాడుతున్నారు. గత సీజన్‌లో రైతులు ధాన్యం రెట్టింపు స్థాయిలో పండించినప్పటికి బియ్యం ధరలు అమాంతం పెరగడంతో మార్కెట్‌లో సన్నబియ్యం కొనలేకపోతున్నారు. ఇక్కడి పండించిన ధాన్యాన్ని దళారులు అధిక ధరలకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు తరలించడంతోనే బియ్యం ధరలు ఆకాశానంటుతున్నాయి. జిల్లాలో నిత్యం పెరుగుతున్న బియ్యం ధరలతో పూట తిండికి దూరం అవుతున్నామని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్ లో రైతుల బియ్యం ధరలు పెరగడంపై అంతు పట్టడం లేదు. సన్నరకం ధాన్యం పండించడం కొంత తక్కువగా ఉన్నప్పటికీ గతంలో పోలిస్తే ధరలు మాత్రం పెరిగాయి. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి ఈ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తోంది. కొన్నిచోట్ల ధాన్యం బాగా పండినా బియ్యం ధరలు అమాంతం పెరగడంపై సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసి మిల్లింగ్ అనంతరం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీన్ని అరికట్టడంలో పౌరసరఫరాల అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు.ఫలితంగానే ఈ ఏడాదిలో బియ్యం ధరలు పెరిగాయని, ఇతర రాష్ట్రాలకు ఎగుమతిని నిరోధిస్తే ఈ పరిస్థితి ఉండదని పలువురు అంటున్నారు

**ధరలు ఇలా..**

| క్వింటాలు | గతేడాది - ప్రస్తుతం |
|---|---|
| బిపిటి కొత్తవి | 4,000 - 4,600 |
| బిపిటి పాతవి | 4,600 - 5,200 |
| జైశ్రీరామ్ కొత్తవి | 4,400 - 4,800 |
| జైశ్రీరామ్ పాతవి | 5,600 - 6,800 |
| హెచ్ఎంటి | 4,600 - 5,600 |
| బాస్మతి | 9.000 - వంతున ధరలు |

పలుకుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

# మున్సిపల్ కార్మిక సంఘాలను మరోసారి చర్చలకు పిలిచిన ఏపీ ప్రభుత్వం

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో ఆయా సంఘాలతో మరోసారి చర్చలు జరపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2న ఉదయం 11 గంటలకు సచివాలయంలో మున్సిపల్ కార్మిక సంఘాల ప్రతినిధులతో మంత్రుల బృందం చర్చలు జరపనుంది. రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ సహా ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొననున్నారు. గత వారం రోజులుగా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవటంతో పరిస్థితులు దారుణంగా మారాయి. కరోనాతో పాటు ఇతర అంటు వ్యాధులు ప్రబలుతుండటంతో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరుగుతోంది. సమాన పనికి సమాన వేతనం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సహా 13 డిమాండ్లను నెరవేర్చాలని మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగారు. మొదటి దఫా జరిగిన చర్చలు విఫలమవడంతో కార్మిక సంఘాలను ప్రభుత్వం మరోసారి చర్చలకు పిలిచింది. మరోవైపు డ్రైనేజీ కార్మికులు, శానిటేషన్ వాహనాల డ్రైవర్లు, మలేరియా వర్కర్లకు రూ.6 వేల ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్సును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.

# 4న స్టేట్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ పర్యటన

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ జనవరి 4 వ తేదిన మంగళగిరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ కార్యాలయంలో ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు మంగళగిరి మెయిన్ రోడ్డు ఈద్గా ఎదురు వున్న భవనంలోని 3, 4 అంతస్తులలో అందుబాటులో వుంటారు . మైనారిటి క్యాటగిరి కింద వచ్చే ముస్లింలు , క్రైస్తవులు , సిక్కులు , జైనులు , పారశీలు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందవచ్చును . ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె . ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ , వైస్ చైర్మన్ డాక్టర్ ఆదిపి జాషువా డానియెల్ మరియు సభ్యులు సయ్యద్ హిదాయతుల్లా , షేక్ సైపుల్లా , జితెందర్ జిత్ సింగ్ లకు జనవరి 4 వ తేదిన తమ సమస్యలను రాతపూర్వకంగా స్వయంగా అవసరార్థులు నేరుగా అందజేయవచ్చును . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలసిందిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె .ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు

# అధికారులకు సన్మానం



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు నగరం లో జరిగిన నంది నాటకోత్సవం -2022 పోటీలు నిర్వహణకు సహకరించిన జిల్లా యంత్రాంగానికి సంబంధిత శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టివి, నాటక రంగ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ శేష సాయి, కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు లను కలిసి ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆర్ జే డీ (రిటైర్డ్ ) జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్లకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు

తెనాలి, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందర్భంగా పలువురు జిల్లా జనసేన నాయకులు సోమవారం తెనాలి జనసేన పార్టీ కార్యాలయంలో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని కలిసి శుభాకాంక్షలు అందజేశారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పలువురు నాయకులు ఉన్నారు.



## కార్డుదారుల ఇంటి వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ

### వాలంటీర్ల పర్యవేక్షణలో మరింత కట్టుదిట్టంగా....

### జేసీ సంపత్ కుమార్.



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇప్పటివరకు నిత్యావసర సరుకులను సంచార వాహనాల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్న విధానంలో స్వల్ప మార్పులు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల నుంచి వాలంటీర్ క్లస్టర్స్ లో కార్డుల సంఖ్యను బట్టి 5 నుండి 10 పంపిణీ నిర్ణీత ప్రదేశములు గుర్తించి, ఆ ప్రదేశంలో వీధికి ఇరువైపులా ఉన్న కార్డుదారులకు సౌకర్యవంతముగా ఉండేలా రేషన్ పొందవచ్చునని వివరించారు. వాలంటీర్ల పర్యవేక్షణలో నిత్యావసర సరుకుల పంపిణీని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇక నుంచి రేషన్ పంపిణీ చేస్తున్న వాహన ఆపరేటర్లు క్లస్టర్స్ లో పంపిణీ చేసేందుకు ఒకరోజు ముందుగా సంబంధిత వాలంటీర్లకు సమాచారము ఇవ్వాలన్నారు. ఉదయం 7 గంటల నుండి ఆ క్లస్టర్‌లో వాలంటీర్ల పర్యవేక్షణ లో నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలన్నారు. ఈ మేరకు వాలంటీర్ యాప్ లో నిర్దేశిత ప్రదేశములును నమోదు చేసి ఉండటం వల్ల సదరు ప్రదేశంలో పంపిణీ కార్యక్రమము నమోదవుతాయన్నారు. ఒక వేళ ఎవరైనా కార్డుదారులు నిర్ణీత సమయములో అందుబాటులో లేని పక్షంలో సరుకుల పంపిణీ ముగింపు రోజైన 17వ తేదీన సంచార వాహన సంబంధిత గ్రామ/వార్డు సచివాలయం వద్ద సంబంధిత కార్డుదారులకు సమాచారము ఇచ్చి మిగిలిన వారికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మార్పులపై సంబంధిత అధికారులకు, వాలంటీర్లకు, సంచార వాహన ఆపరేటర్లుకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా లోని బియ్యం కార్డు దారులు వారికి సంబంధించిన రేషన్ పొంది ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక విలువలు గలిగిన పోర్ట్ ఫైడ్ సార్టెక్స్ బియ్యాన్ని ఆహారంగా వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

### కలెక్టర్‌ను న్యూయర్ శుభాకాంక్షలు తెలిపిన జేసీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓ లు ఎం వాణి, పద్మావతి, డి రాజు జిల్లా కలెక్టర్ పి రాజాబాబును వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రధాన న్యాయమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణా సారికని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### గోపు సత్యనారాయణ ఇంటి వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా మచిలీపట్నం మండలం కానూరులో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్య నారాయణ ఇంటికి రూరల్ నుండి నాయకులు, కార్యకర్తలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కట్ చేసిన కేకు ఆకుపచ్చ రంగులో ఉండి దాని పైన "రైతేరాజు"అని ఉండటం పలువురు రైతుల్ని ఆకార్షించింది. గొపు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరికి మంచి జరగాలని కోరుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వేముల శివాజీ, చిట్టిబొమ్మ వనరాజు, చీటికీనేటి అయ్యప్ప, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని, ఇవన రామాంజనేయులు, మోకా రాజు, పెదసింగు రమణ, కొక్కిలిగడ్డ గోవిందరాజులు, పీత రాము, తిరుమలశెట్టి పిచ్చియ్య, జొన్నల అబ్బులు, గమిడి రాజు, దివి మహేష్, కొక్కు జయకృష్ణ, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# పుస్తక పంపిణీ కేంద్రాలను వినియోగించుకోవాలి






### గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ

**కృష్ణలంక, జనవరి 1, మేజర్ న్యూస్ :** పుస్తక పంపిణీ కేంద్రాలను విద్యార్థులు, ప్రజలందరూ వినియోగించుకోవాలని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ టి. జమల పూర్ణమ్మ తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ అధ్వర్యంలో కృష్ణలంక హైస్కూల్లోరోడ్డులో ఏర్పాటు చేసిన బుక్ డిపాజిట్ సెంటర్ను ఆ సంస్థ చైర్ పర్సన్ టి.జమలపూర్ణమ్మ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థలో పుస్తక పంపిణీ కేంద్రాల ఉద్దేశ్యం ఏమంటే మారుమూల ప్రాంతాలు, పట్టణాలలోని చిన్న చిన్న ప్రాంతాలకు కూడా గ్రంథాలయాలు అందరికీ అందుబాటులో వుండాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో వున్నటువంటి అన్ని బుక్ డిపాజిట్ కేంద్రాలను కూడా అభివృద్ధి చేసి గ్రంథాలయాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈరోజున కృష్ణలంకలో బీడీసీ (బుక్ డిపాజిట్ సెంటర్)ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఎంవీడీ పీ నగేష్ మాట్లాడుతూ బీడీ సీలోని పత్రికలను, పుస్తకాలను స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయం గ్రేడ్-1 అధికారిణి కె. రమాదేవి మాట్లాడుతూ బీడీ సీని విద్యార్థులు, పోటీ పరీక్షలకు వెళ్లే అభ్యర్థులు, ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జి.ఉమారాణి, వై.ధనలక్ష్మి, కె. రాంబాబు, ఫణిబాబు, కె.వి. సుబ్రమణ్యం, డి.సుబ్రమణ్యం, కేర్టేకర్ పడిది హేమసారిక తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో నూతన సంవత్సర వేడుకలు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, కార్యదర్శి యం వి డి టి నగేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో అందరికీ అన్ని విధాల మంచి జరగాలని కోరుకుంటున్నాను అని, కొత్త ఆశలతో కొత్త ఏడాది లోకి అడుగు పెట్టి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు పాఠకులు చైర్ పర్సన్ వారికి, కార్యదర్శి వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఐ వి వి రామారావు, విద్యార్థిని, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని గ్రంధాలయ నిర్వాహకులు, పాఠకులు పాల్గొన్నారు.రోజు గవర్నర్ పేట, బందర్ రోడ్, విజయవాడలో గల ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, కార్యదర్శి యం వి డి టి నగేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో అందరికీ అన్ని విధాల మంచి జరగాలని కోరుకుంటున్నాను అని, కొత్త ఆశలతో కొత్త ఏడాది లోకి అడుగు పెట్టి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు పాఠకులు చైర్ పర్సన్ వారికి, కార్యదర్శి వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఐ వి వి రామారావు, విద్యార్థిని, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని గ్రంధాలయ నిర్వాహకులు, పాఠకులు పాల్గొన్నారు.

### సమాచార, పౌర సంబంధాల శాఖకు మరింత వన్నెతెచ్చేలా

# సమన్వయంతో పనిచేయాలి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 1, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసి, ప్రజల అభిప్రాయాను, ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేయడంలో వారధి అయిన సమాచార, పౌర సంబంధాల శాఖకు మరింత వన్నెతెచ్చేలా సమన్వయంతో పనిచేయాలని సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత కోరారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని స్థానిక రాష్ట్ర ప్న్రభుత్వ అతిథి గృహంలో గల జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు అదనపు సంచాలకులు స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు స్వర్ణలత మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందని.. ఈ పథకాలు, కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కృషి చాలా గొప్పదని.. 2024లో నూ శాఖ అధికారులు, సిబ్బంది కొత్త ఉత్సాహంతో పనిచేసి డిపార్టుమెంటుకు మంచి పేరు తీసుకురావాలని అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు చేరవేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సమాచార శాఖ సిబ్బంది ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పీఆర్‌వో వీవీ ప్రసాద్, ఏఐఈ వి.వరప్రసాద్, ఏవీఎస్ ఎ.సాయిబాబా తదితరులు హాజరయ్యారు.



# క్రీడా అభివృద్ధికి క్రీడా కిట్స్ పంపిణీ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా కిట్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు పి.ఇ.టి కోసూరు పూర్ణచంద్రరావు అన్నారు. సోమవారం నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని కీర్తి శేషులు గైనేడి రామారావు జ్ఞాపకార్థం వారి సతీమణి హైమావతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడల అభివృద్ధి నిమిత్తం 4 వేల రూపాయల విలువ గల ఫుడ్ బాల్స్‌ను పి.ఇ.టి. కోసూరు పూర్ణచంద్రరావు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు జి.ఎన్.బి గోపాల్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీకి సోమవారం కొత్త సంవత్సర కానుకగా అందచేశారు.

# ధూళిపాళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పెదకాకాని మేజర్ న్యూస్ : ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నూతన సంవత్సర కేక్ కట్ చేసి 2023 కు వీడ్కోలు పలికి 2024 సంవత్సరానికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు అభిమానులు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమా ర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ శు భకరంగా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో విరాజల్లాలని కోరారు ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ఆలోచించి జీవితంలో మంచి నిర్ణయాలు తీసుకొని జీవితాంతం సంతోషంగా గడపాలని కోరారు భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావా ల్సిన ఆవశ్యకత ఉందన్నారు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తమకు మంచి చేస్తారు అనుకునే నాయకులని ఎన్నుకోవాలని కోరారు రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాల ంటే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు ప్రతి కార్యకర్త విశ్రమించకుండా కష్టించి పనిచేయాలని కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని అన్నారు మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ తెలుగుదేశం గుంటూరు పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ అల్లావుద్దీన్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళి మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయ ఇన్చార్జ్ షేక్ అబ్దుల్ అజీజ్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల మల్లికార్జునరావు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ తెలుగు యువత పెండ్యాల సురేష్ రాము మండల పరిధిలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# చినకాకాని గ్రామంలో నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం

మంగళగిరి మేజర్ న్యూస్: టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా పనిచేసి 2024లో నారా లోకేష్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య కోరారు. మంగళగిరి మండలం చినకాకానిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ టీడీపీ కార్యాలయంను నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు, పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నందం అబద్దయ్య మాట్లాడుతూ చినకాకాని గ్రామంలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడం అనేది ఎంతో ఆనందకరం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా లోకేష్ ఇప్పటికే సంక్షేమ కార్యక్రమాల ద్వారా మంగళగిరి ప్రజలకు భరోసా కల్పించారని, గెలిచిన తర్వాత మంగళగిరిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్ధసారథి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, చినకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పలగాని నాగబాబు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, మాజీ సర్పంచ్ పొన్నేకంటి సాంబశివరావు, మాజీ ఎంపీటీసీలు గుర్రం నరసింహారావు, కుక్కమళ్ళ శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుంకర రఘుపతిరావు, మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్, పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పకుల ఓంకార్, సంకా బాలాజీ గుప్త, గోవాడ రవి, మన్నెం శ్రీనివాసరావు, మల్లవరపు కోటేశ్వరరావు, నక్కా సాంబశివరావు, కోనంకి శ్రీనివాసరావు, ఆకురాతి సాంబశివరావు, చాగర్లమూడి నరేంద్రబాబు, కంకణాల సుధీర్ బాబు, ఈపూరు మరియదాసు, రామినేని చంద్రశేఖర్, చెరుకుపల్లి నరేష్, గడ్డిపాటి గౌతం ఆర్థల నాగేశ్వరరావు, సంగనపల్లి యేసు రత్నం, కఠారి ప్రసాద్, మర్రి గోపి, గుర్రం శ్రీనివాసరావు, సుంకర రామారావు, లింగినేని శ్రీనివాసరావు, కఠారి నందు, కఠారి జేసుదాసు, పొన్నేకంటి రాధాకృష్ణమూర్తి, యెండూరి సత్యనారాయణ, కఠారి జోజి తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలలో కిలారి వెంకట రోశయ్య



పెదకాకాని మేజర్ న్యూస్ : ముందుగా స్వయంభు శ్రీ సాక్షి భావనారాయణ స్వామి వారిని దర్శించి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి పార్టీ కార్యాలయ నందు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో. అష్టైశ్వర్యాలతో తులతూగాలని మళ్లీ 2024లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి స్వీట్ బాక్స్ ఇచ్చి పూలదండలతో, పూల బొకే లతో, శాలువాలతో ఎమ్మెల్యేను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో పెదకాకాని మండల పార్టీ అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు పార్టీ నాయకులు ఆలపాటి రాఘవ సుంకర కృష్ణారెడ్డి గోళ్ళ శ్యామ్ ముఖర్జీ షేక్ ఆరిఫ్ గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి పెదకాకాని గ్రామ పంచాయతీ వార్డ్ నెంబర్ అంజిబాబు తదితరులు ఉన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరణ



మంగళగిరి మేజర్ న్యూస్: జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎం టి ఎం సీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదగా ఆవిష్కరించారు.

## బ్రాహ్మణ సేవా సమితి వారి 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : గుంటూరు బ్రాడీపేట లో ని బ్రాహ్మణ సేవా సమితి వారు చెమిటి గంటి రామకృష్ణశాస్త్రి గారి సహకారంతో రూపొందించిన 2024 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సోమవారం నాడు సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగావఝల లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు గొల్లపూడి రామకృష్ణారావు, కార్యదర్శి తుళ్లూరు ప్రకాష్, కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు జీవీఎల్ఎన్ సంజీవరావు, నందిరాజు పాండురంగారావు, నల్లగొండ రాధా, మన్నవ దివాకర శర్మ , సంబరాజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




గుంటూరు, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో . సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఆ పార్టీ నేతలు నిర్వహించారు .జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ వచ్చి కేక్ కట్ చేసి పలువురికి శుభాకాంక్షలు అందజేశారు. . ఈ సందర్భంగా బోనబోయిన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, వీర మహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బూర్ల రామాంజనేయులు నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ గడిచిన గత సంవత్సర కాలాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజలు పడ్డ ఇబ్బందులు రాబోవు నూతన సంవత్సరంలో ఉండకూడదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నుంచి విముక్తి కలగాలని సూచించారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్, మన్నవ పూర్ణచంద్రరావు , ఇమ్మడి లీల మల్లేశ్వర రావు, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాస్,ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, ఐ టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ కల్లూరి అవినాష్, గుంటూరు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు, బుర్రి సురేష్, దాదిగోపాల్, షేక్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడిలు రోడ్డుపై కూర్చుంటే జగన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదు ?

**నందిగామ, జనవరి 1, మేజర్ న్యూస్ :** పట్టణం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడి మహిళలు రాష్ట్ర ప్రభుత్వం వారికి సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న దీక్షకు పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదేపా నేతలతో కలసి వారి దీక్షకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ గత 21 రోజులుగా అంగన్వాడి మహిళలు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే తాడేపల్లి ప్యాలెస్ పిల్లి జగన్ రెడ్డి దృష్టికి అధికార పార్టీ నేతలు ఎందుకు తీసుకు వెళ్ళలేక పోతున్నారు. జగన్ రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఒక నియంతలా పరిపాలన చేస్తున్నాడు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.. రిటైర్మెంట్ ఉద్యోగులకు పెన్షన్ సదుపాయాలు కల్పించాలి.కుటుంబాలను సైతం విడిచి వారి సమస్యల పరిష్కారం కోసం రోడ్డుకెక్కిన అంగన్వాడి మహిళల సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం దిగి రావాలని కోరుకుంటూ వారి కుటుంబాలకి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు వద్ద సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. గుడ్లవల్లేరు మండలం కుచికాయలపూడికి చెందిన దొండపాటి అరవింద్ తన బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురై మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. ఈ విషయంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు గ్రామీణ పోలీసులు తెలిపారు.

### సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మృతి



**వత్సవాయి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మంగొల్లు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ సానుభూతి పరుడు మృతి చెందినారు. సిపిఎం పార్టీ సానుభూతిపరుడు మృతి చెందిన విషయం తెలియగానే పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతి చెందిన్నారు. గ్రామానికి చెందిన చిలక నాగేశ్వరరావు( 80) వయసు రీత్యా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన వయసులో గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులుగా విశేష సేవలాందించారు అని తెలిపారు. ఆయనకు భార్య కృష్ణవేణి కుమారులు ఇద్దరు కలిగి ఉన్నారు పెద్ద కుమారుడు భాను ప్రసాద్ జన విజ్ఞాన వేదికలో కొంతకాలంగా పనిచేశారు. తర్వాత ఆర్ఎంపీ డాక్టర్ గా అనిగండ్లపాడు గ్రామంలో స్థిరపడ్డారు. రెండవ కుమారుడు చలపతి వ్యవసాయ కార్మికుడిగా ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు పద్మావతి, హైమావతి, వివాహాలు అయి మనవాళ్లు మనవరాలు కలిగి ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ సభ్యులు దేవినేని లక్ష్మీనారాయణ పటేల్, పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ సానుభూతిపరులు ఎస్ కే నబి, నెల్లూరు మాధవ్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, నల్లబోతుల లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, దాసు సందర్శించి వారి పార్ధువ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పేదలకు దుప్పట్ల పంపిణీ పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సినిమా హాల్ సెంటర్‌లో పేదలకు నూతన సంవత్సరం సందర్భంగా దాత కుక్కల వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్) మనవరాలు బడుగు అకిరా పుట్టినరోజు సందర్భంగా వితరణగా ఇచ్చిన దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు. చలికాలంలో ఎంతో ప్రేమతో తమకు దుప్పట్లను వితరణగా ఇచ్చిన దాతలకు పేదలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొబ్బల కోటేశ్వరావు( డీకే )బూర్సు శివ, కెవిఆర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం వాకర్స్ అసోసియేషన్‌కు జిల్లా స్థాయి బహుమతులు

**గన్నవరం, జనవరి 1, మేజర్ న్యూస్ :** అనేక సేవా కార్యక్రమాలకు గాను గన్నవరం వాకర్స్ అసోసియేషన్ కు జిల్లా స్థాయి అవార్డులు లభించాయని ఆ సంస్థ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ మూర్తి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం గన్నవరం బాలుర క్రీడా మైదానంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా బాల కృష్ణ మూర్తి మాట్లాడుతూ... తాము నిర్వహించిన వైద్య, ఆరోగ్య కాంపులకు వాకర్స్ ఇంటర్నేషనల్ ఈ అవార్డులు ప్రకటించి, వాటిని బహూకరించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో, బెస్ట్ బ్లడ్ క్యాంప్, బెస్ట్ ప్రాజెక్ట్స్, బెస్ట్ కాలెండర్ ఈవెంట్స్, బెస్ట్ పూర్ ఫీడింగ్ టు చిల్డ్రన్స్, బెస్ట్ వాకింగ్ ట్రాక్ కు సంబంధించి అవార్డులు వచ్చాయని తెలిపారు. అలాగే ఉత్తమ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అవార్డులు, క్యాబినెట్ ట్రెజరర్, క్యాబినెట్ అడ్వయిజర్, క్యాబినెట్ సెక్రెటరీ, బెస్ట్ క్లబ్, బెస్ట్ డిప్యూటీ గవెర్నర్ అవార్డులు గెలుచకున్నామని, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, గన్నవరం ప్రజల అండదండలతోనే తాము ఈ అవార్డులు సాధించగలిగామని చెప్పారు. ఇంటర్ నేషనల్ వారు నిర్వహించిన నడక పోటీల్లో మారుబోయిన శ్రీనివాసరావు, గంపా సాంబశివరావు జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. ఈ. కార్యక్రమంలో నిడమర్తి నాగేశ్వరరావుతోపాటు, ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, వి.కే.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్. డి.శ్రీనివాసరావు,



వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, మాజీ ప్రధానోపాధ్యాయులు వీసం నరసింహారావు, కార్యవర్గ సభ్యులు పువ్వుల ఆదినారాయణ (బాబ్జీ), దొనవల్లి నాగేశ్వరరావు, సగ్గుర్తి శ్రీనివాసరావు, మిరపా నాగేశ్వరరావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార సలహా, సంఘాలను తుంగలో తొక్కిన ప్రభుత్వం



**నందిగామ, జనవరి 1, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆహార సలహా, సంఘాలను, గ్రామస్థాయి నుంచి, మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో, ప్రజలకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేందుకు ఆహార సలహా సంఘాలను గత ప్రభుత్వ హయాంలో నియమించిందని కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరకాలంలో ఆహార సలహా సంఘాలను పూర్తి గా తుంగలో తొక్కేసిందననీ నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఆహార సలహా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలతోపాటు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉండే ఈ కమిటీలో నిత్యావసర సరుకులు పంపిణీ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే కమిటీల ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడానికి ఈ సంఘాలు ఉపయోగపడేవనీ పేర్కొన్నారు.సరుకులు పంపిణీపై పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు. పంపిణీ పర్యవేక్షణకు ఆహార సలహా సంఘాల్లో గ్రామస్థాయిలో సర్పంచ్, మండల స్థాయిలో మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ చైర్మన్‌లు సారధ్యంలో ఈ కమిటీలు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనిచేసేయని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ప్రతినెల క్రమం తప్పకుండా ఈ సమావేశాలు జరిపి సమ స్యలపై చర్చించేవారనీ కానీ ఈ నాలుగున్నర గతంలోఈ కమిటీలు ఉన్నప్పుడు రేషన్ డిపోల నుంచి ప్రజల కు సరుకులను సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకునే వారిని ఆహార సలహా సంఘాలు కమిటీలు లేకపోవడంతో నిత్యవసర సరు కులు పంపిణీలో జరుగుతున్న లోపాలు ఎక్కువయ్యాయనీ, ఆరోపించా రు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని స్థాయిలో ఆహార సలహా సంఘాలను పునరుద్దించాలని వీరంకి వీరాస్వామిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివశంకర్ భగవాన్‌కు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర్ భగవాన్‌కు దక్షిణాయనం, హేమత్ ఋతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం పంచమి తిధిని పురస్కరించుకుని సోమవారం నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మీ ఆలయ అర్చకులు కాళీభట్ల సుబ్బయ్య శాస్త్రిలు ముందుగా కృష్ణానదీజలాలలతో అభిషేకించి నవవిధ అభిషేకాలు, అర్చనలు, గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోసి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వార్లను దర్శించు కుని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు. దివిసీమ వ్యాప్తంగా దేవాలయాలు భక్తులతో కలకలలాడాయి. ఆంగ్ల సంవత్సరాది పుస్కరించుకుని భక్తులు దేవాలయాలకు పొటెత్తి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

### సీఎం జగన్‌కి ఎమ్మెల్సీ అరుణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నందిగామ, జనవరి 1, మేజర్ న్యూస్:** అమరావతి తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని ఆప్యాయంగా పలకరించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామ వాంలటీర్లా.. రౌడీలా..?

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామ వాలంటీర్లు వీధి రౌడీల్లా వ్యవహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా గాయపడి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ ముక్కు శ్రావణిని సోమవారం ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించి మాట్లాడారు. మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామంలో నూతన సంవత్సరం వేడుకల్లో గ్రామ వాలంటీర్ కొక్కిలిగడ్డ గోపి, కె సుధాకర్‌తో పాటు మరి కొందరు చేసిన దాడిలో మహిళకు గాయాలు అయిన సంఘటన 31 డిసెంబర్ ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. శ్రావణిని గోవర్ధన్ పరామర్శిం చగా, బాధిత మహిళ కన్నీట పర్వాతం అయి బాధను వెలగక్కింది. తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన సంవత్సరం వేడుకలకు కేక్ కట్ చేసుకుంటున్న చోటుకు వచ్చి కారణం లేకుండా వచ్చి తన భర్తకు కొడుతున్నాడని, తను అడ్డుపడితే ఆమెపై కూడా మూర్ఖంగా ప్రవర్తిస్తూ పొత్తి కడుపులో తన్నడంతో క్రిందికి పడిపోగా తనకు ఇష్టం వచ్చినట్లుగా పిడిగుద్దులు గుద్దానని, అంతటితో ఆగకుండా కర్రలు తీసుకుని తీవ్ర స్థాయిలో దాడి చేసారని బోరున విలపించింది. తన వెనుక అధికార పార్టీ ఉందని, పెద్ద రాజకీయ నాయకులు ఉన్నారని, బహిరంగంగా అరుస్తూ ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ చిందులు వేస్తున్నారేంటి అని,మీ అంతు చూస్తానని బెదిరించాడని అతని వల్ల ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని వేడుకుంది. ఈ విషయం పై దోవా గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లను విధుల నుండి తప్పించాలని, దాడికి సంబంధించిన విషయాన్ని విచారించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దివిసీమలో పెద్ద ఎత్తున నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు





ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేత చిట్టూరి రమేష్







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను దివిసీమలో పెద్ద ఎత్తున నిర్వహించారు. సోమవారం నూతన ఆంగ్ల సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు కు తన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆంగ్ల సంవత్సర వేడుకలను తెలిపి కేక్‌లు కట్ చేయగా సింహాద్రి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచి పెట్టారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన నేతలు, నాయకులు, పార్టీ అభిమానులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, అధికారులు అనాధికారులు పెద్ద ఎత్తున పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలపగా అభిమానులు తెచ్చిన కేక్‌లను సింహద్రి, ఉమ్మడి కృష్టా, గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు తన కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) లకు ఆ పార్టీ అభిమానులు, నేతలు, అధికార, అనాధికార సిబ్బంది, ఉద్యోగస్థులు పెద్ద ఎత్తున కేక్‌లు, పూల బొకేలతో ఆంగ్ల సంవత్సర వేడుకలను తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరించి మిఠాయిలు పంచి పెట్టారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆద్వర్యంలో జనసేన వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెళ్ళ మనోహర్‌ను తెనాలిలో కలిసి నూతన సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపి దుసాలువాతో సత్కరించారు. జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో పాపారావు కార్యాలయంలో పార్టీ నేతలు, అభిమానులు తీసుకువచ్చిన కేక్‌లను కట్‌చేసి మిఠాయిలు పంచి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబును చిలకలపూడి పాపారావును జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్‌లను ఒకే గజమాలతో ఘనంగా అభిమానులు సత్కరించారు. మొత్తం మీద అవనిగడ్డలో వైయస్ఆర్, టిడిపి, జనసేన నియోజకవర్గ పార్టీ కార్యాలయాలు అధికారులు, అనాధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కోలాహలంగా ఉన్నాయి. దివిసీమ మొత్తం మీద స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఎం.పి.పి తుంగల సుమతీదేవి ఆద్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ మరియాదేవి, ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి, ఎం.పి.టి.సి సభ్యులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబును నాగాయలంక మండల ఎం.పి.పి భోగాది రాఘవరాణి, మండల పార్టీ కన్వీనర్ భోగాది శేషగిరిరావు, జడ్.పి.టి.సి మోకా బుచ్చిబాబు, రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ డైరెక్టర్ మద్ది చిన్నారి, నాగాయలంక బర్రంకల, ఏటిమోగ పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు తోట సాయి బాబు, తమ్ము సోమేశ్వరరావు, ఎం.పి.టి.సి మోకా నాగప్రసాద్, తోట కృష్ణయ్య, మత్తి కొండలు, రేపల్లె రాంమోహన్‌రావు, భోగాది రాధాకృష్ణలతో పాటు పలువురు నాగాయలంక మండల పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ రాష్ట్ర యువ జన విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గాజుల జయగోపాల్ తన మిత్ర బృం దంతో నియోజకవర్గ పార్టీ కార్యాలయంకు భారీగా తరలివెళ్ళి ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబుకు కడవకొల్లు నరసింహారావులకు శుభాకాంక్షలు తెలిపారు.





## కొనసాగుతున్న అంగన్వాడి వర్కర్ల సమ్మె

**జగ్గయ్యపేట జనవరి 1 మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆధ్వ ర్యంలో సోమవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బి.రాము మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజు కూడా అంగన్వాడి అక్కచెల్లెళ్ల పండగ జరుపుకునే ఆనందం లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ఆలోచించి అంగన్వాడి వర్కర్స్, హెల్ప ర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మి,మేరి, లీల జానమ్మ, ఉమారాణి ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు.







## ఆటల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట జనవరి 1 మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 5 వ తేదీ నుండి గ్రామస్థాయిలో నిర్వహించే ఆటలు పోటీల కరపత్రాలను ఆదివారం రాత్రి ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా గత 39 సంవత్సరాల నుండి గ్రామ యువత కోడిపందాలు, పేకాట, జూదం వంటి వాటి వైపు వెళ్లకుండా కబాడీ, క్రికెట్, షటిల్, మ్యూజికల్ చైర్స్, వ్యాసరచన, స్లో సైకిల్, మోకులాగుట, ముగ్గులు వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటువంటి క్రీడలు నిర్వహించడం అభినందనదాయకం అన్నారు. ఈ ఆటల పోటీలు ఈనెల 5వ తేదీ క్రికెట్ పోటీలతో ప్రారంభమై ఈ నెల 15వ తేదీ సంక్రాంతి పండుగ రోజు ముగ్గుల పోటీలతో ముగుస్తాయి అన్నారు. ఈ ఆటల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15 సంక్రాంతి పండుగ సందర్భంగా బహుమతులు ప్రధానం చేయటం జరుగుతుందన్నారు. ఈ ఆటల పోటీల్లో ప్రశాంతమైన వాతావరణంలో క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, షేక్ బడే మియా, ఎస్ రామనాథం, కోటా రవికుమార్, కోటా కృష్ణ, డి నరేంద్ర, కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, బాలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధంగా సేవ చేయటం కోసం మాత్రమే రాజకీయాల్లోకి రావాలి

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** నీతి,నిజాయితీ, నిస్వార్ధంగా సేవ చేయటం కోసం మాత్రమే రాజకీయాల్లోకి రావాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్( నాని)అన్నారు.సోమవారం ఎంపీ కార్యాలయం కేసినేని భవన్లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పట్నాల హరిబాబు, ఎమ్మెస్ బేగ్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని పలు పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలో చేరిక్షలు ఎంపీ కేశినేని నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో నాయకులు చేరారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడుతూ విజయవాడ వెస్ట్ నుంచి తన కుమార్తె శ్వేత పోటీ చేస్తుందన్న ప్రచారం జరుగుతోందని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నేను, నా కుమార్తె శ్వేత కానీ, నాకుటుంబ సభ్యులు ఎవరు పోటీ చేయరని అన్నారు. నీతి నిజాయితిపరులే రాజకీయాల్లోకి రావాలని,సంపాదన కోసం కొంతమంది రాజకీయాల్లోకి రావడం ఫ్యాషన్‌గా మారిందన్నారు.నేను దోచుకోను, ఇంకొకరిని దోచుకోనివ్వనునని, అందుకే నాపై అక్రమార్కులు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. 2019లో ఎమ్మెస్ బేగ్ తెలుగుదేశం పార్టీలో చేరారని,నేను ఎమ్మెస్ బేగ్ ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే, చంద్ర బాబు వద్దకు తీసుకు వెళ్లానని,పశ్చిమ నియోజకవర్గం పట్ల, ముస్లిం సామా జిక వర్గం పట్ల, ఎమ్మెస్ బేగ్ తండ్రి స్వర్గీయ ఎం కె బెగ్ కి ఉన్న నిబద్ధత ఎమ్మెస్ బేక్కి కలిసి వస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో మరో 25, 30 ఏళ్లు నిజాయితీ గల,మంచి ముస్లిం నాయకుడు ఉండాలని ఎమ్మెస్ బెగ్కి పశ్చిమ నియోజకవర్గం లో నా మద్దతు ఇస్తున్నాని, విజయవాడలో అవినీతి, అక్రమార్కులను సహించేదే లేదుని, వారితో పోరాడేందుకునేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.కొన్ని కబంధహస్తాల నుంచి వెస్ట్ నియోజకవర్గాన్ని కాపాడేందుకే బాధ్యత తీసుకున్నాని,పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు మంచి వ్యక్తిని ఎన్నుకుంటారన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్(అన్న), రాష్ట్ర నగరాల సాధికార సమితి తిరుమలేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల్ రమణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, పశ్చిమ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, పలు డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులుతదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాజా ఎస్.వి సుధాకరరావుని ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త, రాజా ఎస్.వి సుధాకరరావు ని మైలవరం పట్టణంలోని ఆయన స్వగృహంలో ప్రత్యేకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పులి చిన్న



తుళ్లూరు మేజర్ న్యూస్ : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని దళిత జేఏసీ నేత తెలుగుదేశం పార్టీ తాడికొండ నియోజకవర్గ నాయకులు పులి చిన్న నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు సోమవారం మీడియాతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని రాబోయే కాలంలో మంచి జరగబోతుందని అన్నారు భవిష్యత్తులో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండే నాయకత్వం వస్తుందని అన్నారు మీ అందరి సహకారంతోనే గత నాలుగేళ్ల ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు పై పోరాటం చేశామని తెలిపారు భవిష్యత్తులో మీ అందరి సహకారంతో ముందుకు నడుస్తానని అన్నారు అమరావతి ఉద్యమంలో మీడియా మిత్రులు చేసిన సేవలు మర్చిపోలేమని వారికి కృతజ్ఞతలు తెలిపారు

## చిలకా విజయ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చిలుక విజయ్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దళితుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిలుక విజయ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శం గా తీసుకొని ముందుకు సాగుతామన్నారు. సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా చిలుక విజయ్ యూత్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటి ,మధు ,రవి ప్రేమ్ కుమార్ ,బాబురావు ,వినోద్, జోషి ,అన్నారావు , ఏసుబాబు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయం లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు న్యూ ఇయర్ కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 2024లో అందరికీ మంచి జరగాలని, రానున్న ఎన్నికలలో ఈ సైకో ప్రభుత్వం పోయి, సైకిల్ ప్రభుత్వం రావాలని, నియోజకవర్గంలో నారా లోకేష్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుని చరిత్ర లో నిలిచిపోయేలా మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కి అందరూ కంకణం కట్టుకోవాలని టీడీపీ నాయకులు ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా పలువురు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి వెంటనే పరిష్కరించాలని నేరవిభాగం డిఎస్పి ప్రకాష్ బాబు, డీఎస్పీ శ్రీనివాసరావు కోరారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఆదేశాలతో డి ఎస్ పి ప్రకాష్ బాబు, డి ఎస్ పి శ్రీనివాసరావు



లు నిర్వహించారు. ఈరోజు నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించారు. ప్రతీ పిటీషనర్ తో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను కోరారు. స్పెషల్ బ్రాంచ్ సి ఐ రాజశేఖరరెడ్డి , శ్రీనివాస్ రావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు







గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా దంపతులు , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి , జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు , ఆర్ డి ఓ పి. శ్రీకర్ , డీఆర్డీఏ , హౌసింగ్ , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్ , వేణుగోపాల్ , వెంకట శివరామి రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రావణ బాబు , ఉప రవాణా కమీషనర్ షేక్. కరీం లు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

# వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




పొన్నూరు మేజర్ న్యూస్ : నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ముందుగా స్వయంభు శ్రీ సాక్షి భావనారాయణ స్వామివారిని దర్శించి నియోజకవర్గ ప్రజలుసుఖ సంతోషా లతో ఆయు రారోగ్యాలతో ఉండా లని పూజా కార్య క్రమాలు నిర్వహిం చి తదుపరి పట్టణ పార్టీ కార్యాల యం నందు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలోలి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూ గా లని మళ్లీ 2024లో వైఎస్ జగన్ మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. పెదకాకానిచేబ్రోలు మరియు పొన్నూరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులుపార్టీ నాయకులు కార్యక ర్తలు వేలాదిగా తరలివచ్చి స్వీట్ బాక్సు ఇచ్చి పూల దండలతో పూల బొకే లతో శాలువాలతోఎమ్మెల్యేని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తరువాతఎమ్మెల్యేని నియోజకవర్గ నాయకులతోపాటుపలు జర్నలిస్టు సంఘాలు పత్రికా విలేకరులు పలువురు ఉద్యోగస్తులు తదితరులుఅందరు కలిసి ఎమ్మెల్యే కినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు అభిమానుల కువై.యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి ఆంగ్లమాననూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మన్నవ ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గుంటూరు, మేజర్ న్యూస్ : చీ గుంటూరు పశ్చిమ నియోజకవ ర్గంలోని అన్ని డివిజన్ల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు వచ్చి మన్నవ మోహన కృష్ణ కి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేసారు 2024 ఆంగ్ల నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటు ఇవ్వాలని, సరికొత్త ఆశయాలతో, ఆలోచనల తో ముందుకు సాగాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్ల సెంటర్, జేకేసీ నగర్ 1%ర% లైన్ లోని మన్నవ మోహనకృష్ణ గారి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర



వేడుకల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి భారీ ఎత్తున నాయకులు, యువత, కార్యకర్తలు, అభిమానులు మన్నవ మోహన కృష్ణ గారిని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ గారు మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని కష్టపూరిత చర్యలకు వైకాపా ప్రభుత్వం నాంది పలికి మోసపూరిత పరిపాలన అందించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో పరాజయం పాలవడం తథ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. నూతన సంవత్సరం అంటే కేవలం తేది మారడం కాదని మన ప్రగతిని సమీక్షించుకునే సమయమని, లక్ష్యసాధనకు పునరంకితం కావాలన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరవాలని ఆనందకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ వేడుకలు ఏర్పాటు చేసి కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు, యువతకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# సమష్టి కృషి, సమన్వయంతో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

































**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 1, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పారదర్శకమైన సేవలు అందించి.. అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో అధికారులు సమష్టి కృషి, సమన్వయంతో ముందుడుగు వేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును కలెక్టరేట్‌లో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సన్నిహితులు, శ్రేయోభిలాషులు కలిసి శుభాకాంక్షలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావుతో పాటు వివిధ శాఖల అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలను అందుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునర్వ్యవస్థీకరణ అనంతరం ఏర్పడిన ఎన్‌టీఆర్ జిల్లాలో సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు జిల్లా అధికారులు, ఉద్యోగులు అందించిన సహకారం మరవలేనిదన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మరింత సమన్వయంతో సమష్టిగా పనిచేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేద్దామన్నారు. విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి, వ్యవసాయ తదితర కీలక రంగాలపై మరింత ప్రత్యేక శ్రద్ధపెట్టగలిగితే ప్రజలు మరింత ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రణాళిక రూపొందించుకొని రానున్న రోజుల్లో జిల్లాను ఓ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దడంలో సహకారం అందించాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్‌డీవోలు పి.సాయిబాబు, కె.మాధవితో పాటు జిల్లా అధికారులు డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, సహకార అధికారి సీహెచ్ శైలజ, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ బాషా, సాంఘిక సంక్షేమ అధికారి విజయభారతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పౌర సరఫరాల అధికారి జి.మోహనబాబు, పశుసంవర్ధక శాఖ అధికారి విద్యాసాగర్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. జె.సుమన్, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, వీఎంసీ అదనపు కమిషనర్ సత్యవతి, పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, సమగ్రశిక్ష పీవో జి.మహేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, డీఈవో సీవీ రేణుక, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ విజయశ్రీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.








## గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సర వేడుకలు



**గన్నవరం, జనవరి 1, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆద్వర్యంలో 2024 నూతన సంవత్సర వేడుకలు గన్నవరం టౌన్ బస్టాండు సమీపంలో గ్యాస్ కంపెనీ ప్రక్కన గల స్థలములో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండల అధ్యక్షుడులు గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు.. రూరల్ మండల అధ్యక్షుడు గొడ్డలి చిన్న రామారావు.. ఉంగుటూరు మండల అధ్యక్షుడు అరుమాళ్ళ వెంకట కృష్ణారెడ్డి, బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, కార్యదర్శులు కోనేరు సందీప్, అళ్ళ హనుక్, పుట్టా సురేష్ గన్నవరం టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్, రాష్ట్ర పార్టీ నాయకులు దొంతు చిన్న, బచ్చుల బోస్, చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, గూడవల్లి నరసింహారావు, గరిమెళ్ళ నరేంద్ర, మూల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మి. జిల్లా నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, ముప్వ వెంకటేశ్వరరావు, దండు సుబ్రహ్మణ్యం రాజు, జూపల్లి సురేష్, కొండేటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, గన్నవరం ఎం పి టీ సి లు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, పి ఎ సి యస్ మాజీ అధ్యక్షుడు కాసర్నేని వెంకట రంగబాబు, గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసి మోహన్, జాస్తి ఫణి శేఖర్, కొల్ల ఆనంద్ కుమార్, సర్ణల బాలాజీ, బొప్పన హరికృష్ణ, నియోజకవర్గ మండలాల, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పింఛనుదారులు యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్స్ సమర్పించాలి

### జిల్లా ఖజానా లెక్కల అధికారి ఎం హెచ్ రెహమాన్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 1, మేజర్ న్యూస్ :** ఎన్టీ ఆర్ జిల్లాలోని విజయవాడ (ఈస్ట్), కంచికచర్ల, నంది గామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం, విస్సన్నపేట ఉప ఖజానా కార్యాలయాల పరిధి లో పింఛన్ డ్రా చేయు పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్, నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ పింఛను డ్రా చేయు పింఛనుదా రులు లైఫ్ సర్టిఫికెట్స్, నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్ల తో పాటు నాన్ రీ మ్యారేజ్ సర్టిఫికెట్లను జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 29 లోగా సమర్పించాలని జిల్లా ఖజానా, లెక్కల శాఖ అధికారి యమ్. హెచ్. రహిమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పింఛనుదారులకు మెరుగైన వసతులు కల్పించాలన్న సంకల్పం తో ప్రభుత్వం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల స్వీకరణ కు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. జిల్లా లోని ప్రతీ పింఛనుదారు ఈ విధానం ద్వారా తమ లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పింఛనుదారులు తమ నివాసిత ప్రాంతంలో అందుబాటులో ఉన్న మీ సేవా కేంద్రాలు, నెట్ సెంటర్ లు, పోస్టాఫీసు లలో సంప్రదించి తమ తమ లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పిచవచ్చునని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పణ కు ఖజానా కార్యాలయాలను సంప్రదించే పింఛనుదారులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియచేసారు. కనుక పైన తెలియజేసిన విషయాల దృష్ట్యా జిల్లా లోని పింఛనుదారులందరు ప్రభుత్వం నిర్దేశించిన కాల పరిమితి లోగా తమ లైఫ్ సర్టిఫికెట్స్ ను సమర్పించి వారి పెన్షన్ చెల్లింపులను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వారు నిర్దేశించిన కాల వ్యవధి మేరకు లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించని పింఛనుదారుల పింఛను 2024 మార్చ్ 31 నుండి నిలిపి వేయబడుతుందని జిల్లా ఖజానా లెక్కల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## అనాధీనం భూముల రైతులకు న్యాయం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అనాధీనం భూములు కలిగిన రైతులకు న్యాయం చేయాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అన్నారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకుని బ్యాంక్ నుంచి ఋణాలు తీసుకున్న అనాధీనం కేటగిరి భూములు కలిగిన రైతులకు ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే శాపంగా మారిందని ఎద్దేవా చేశారు. రీ సర్వే జరిగిన తరువాత రికార్డు నుండి అనాధీనం భూముల విషయంలో అప్పటి వరకు ఉన్న రైతుల పేర్లు మాయం అయ్యి ప్రభుత్వ భూములుగా నమోదు అవుతున్నాయని ఫలితంగా రైతులు తమ హక్కులను కోల్పోత్తున్నారని అవనిగడ్డ ఒక్క నియోజకవర్గంలోనే సుమారు 25 వేల ఎకరాలకు చెందిన రైతులు తమ హక్కులను కోల్పోత్తున్నారని శేషుబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చొరవ తీసుకుని రెవెన్యూ శాఖా మంత్రి అధికారులతో మాట్లాడి వెంటనే నూతన అడంగల్ రికార్డులలో వీరి పేర్లు పట్టదారులుగా నమోదుకు కృషి చేయాలని సూచించారు. వైసిపి నాయకులు ఈ విషయంలో విఫలం అయితే రాబోయే జనసేన, టిడిపి ప్రభుత్వంలో తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

## తంగిరాల సౌమ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నందిగామ, జనవరి 1, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో సోమవారం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో తెదేపా శ్రేణులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు,సానుభూతిపరులు తదితరులు మర్యాదపూర్వంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు బొకేలు అందజేసి, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 2024 లో తెలుగుదేశం పార్టీలో అధికారంలో వస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, 4 మండలాల ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడు కడుపునిండా భోజనం చెయ్యాలనే బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ



**గుడివాడ, మేజర్ న్యూస్:** కొత్త సంవత్సరం రోజున ప్రతీఒక్కరు నూతన వస్త్రాలు ధరించి కేకులు, ఫ్రూట్స్ పంచుకొని ఆనందంతో ఉంటారని, అదే ఆనందాన్ని ప్రతీ నిరుపేద పొందాలని బిర్యానీ ప్యాకెట్లు పచుతున్నట్టు సామాజిక కార్యకర్త మాచర్ల రామకృష్ణ(ఆర్కే) తెలిపారు. ఆర్కే వారియర్స్ నేతృత్వంలో నిరుపేదలు, యాచకులకు గుడివాడ క్లబ్ వద్ద బిర్యానీ పొట్లాలను అందజేశారు. ఆహార పొట్లాలు అందుకున్న పేదలు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. షేక్ మీరాహషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, మట్టా జగదీష్, గంటా అంజి, నాగసాయి, చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొడాలి నానికి పోలీస్ అధికారుల శుభాకాంక్షలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కొడాలి నానిని సోమవారం ఆయన ఇంటివద్ద డీఎస్పీ శ్రీకాంత్, 1, 2వ పట్టణ, గ్రామీణ సీఐ లు శ్రీనివాస్, తులసీదాస్, ఏసు బాబుతో పాటు డివిజన్ పరిదిలో పనిచేస్తున్న ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకు కోసి అందరికీ పంచారు.

# లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జగన్నాధపురం లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురుపుం`ప్రముఖులు జనసేన, టిడిపి,బిజెపి నాయకులు వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు లేడీయాంప్తిల్ కాలేజ్ ఉపాధ్యాయులు, ప్రముఖ న్యాయవాదులు మచిలీపట్నం నగర పాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది తదితర ఉద్యోగులు లంకిశెట్టిబాలాజీ వనజ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. లంకిశెట్టి అభిమానులతో సోమవారం ఉదయం 6 గంటల నుండి కార్యాలయం కిక్కిరిసింది పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ "బాలాజీ వనజ" సేవలను కొనియాడి దంపతులను సత్కరించారు. బాలాజీవనజ దంపతులు అభిమానంగా వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజి మాట్లాడుతూ మీ అందరి ఆదరఅభిమానాలే మాకు "శ్రీరామరక్ష" అని మీ అభిమానం వెలకట్టలేనిదని అన్నారు. సమాజం కోసం నా వంతు సేవ చేయడంలో ఆఖరి శ్వాస వరకు కృషి చేస్తానని ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ పేదలపట్ల దయా హృదయం కలిగి ఈ మానవజన్మ సార్ధకత చేసుకోవడమే పరమార్ధమని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని గట్టిగా విశ్వసిస్తానని లిలంకిశెట్టిబాలాజిలి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, జనసేన డివిజన్ ఇన్చార్జ్ కొండ మేస్త్రీ సుదర్శన్, ఎల్ఐసి సంఘనాయకులు కిషోర్కుమార్ రత్నారావు, టిడిపి నాయకులు కుంచే నాని, తలారి సోమశేఖర్, పట్టణమెకానిక్ సంఘ అధ్యక్షుడు సుబ్బారావు, టిడిపి, బిజెపి,జనసేన వివిధ సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర మిరియాల కాపునాడు ప్రెసిడెంట్ గంట సురేష్, ఉపాధ్యాయులు, నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది,పలువురు అడ్వకేట్స్ పెడన బందరు గూడూరు మండలాలుకి చెందిన పార్టీ నాయకులు, లంకిశెట్టి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు







**నందిగామ, జనవరి 1, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనం తరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం తడిమిన అనుభవపాఠాలతో జాగ్రత్త పడితే భరోసాతో భవిష్యత్తులోకి అడుగేయవచ్చన్నారు. కాలం ఎంతో విలువైనదని.. కాలం అనేది కొత్త గాయాలు చేసే అస్త్రమే కాదని.. పాత గాయాలు మాన్పే ఔషధం కూడా అని తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. కొత్త సంవత్సరంలో ఎదురయ్యే సరికొత్త సవాళ్లను తట్టుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. నాలుగున్నరేళ్లలో నందిగామ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు నిర్వహించామని. అనంతరం నాలుగు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అభిమాన నేతను..మనసారా పలకరించి నూతన ఆంగ్ల ఏడాదిని ఘనంగా స్వాగతించిన వైసీపీ శ్రేణులు



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** నూతన ఆంగ్ల ఏడా దిని వైసీపీ శ్రేణులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ని మనసారా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే వసంత స్వగ్రామమైన ఐతవరం గ్రామానికి వైసీపీ నాయకులు భారీగా తరలివచ్చారు. పలువురు కేకులను కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకు న్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం జగనన్న పాలనలో అందరికీ మంచి జరుగుతుంద న్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఏ.ఎం.సి చైర్మన్ అప్పిడి సత్యనారాయ ణరెడ్డి, ఎంపీపీలు, జడ్పిటీసీ సభ్యులు, సర్పంచిలు, మండల పార్టీ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు, సొసైటీ చైర్ పర్సన్లు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, పౌర సరఫరా శాఖ అధికారులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యానవన శాఖాధికారులు, మత్స్యశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని కలిశారు.



## మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వారి కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సర ఆరంభ వేడుకలను సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, ప్రవాస భారతీయులు లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి తో కలసి కేకును కట్ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా కార్యాలయానికి తరలివచ్చి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారుల శుభాకాంక్షలు మైలవరం సర్కిల్ పోలీసులు సీఐ మోహనరెడ్డి, సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్ లు, పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం





**జగ్గయ్యపేట జనవరి 1 మేజర్ న్యూస్ :** ఈ నూతన సంవత్సరం నియోజక వర్గ ప్రజలకు మేలు చేస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను స్వ గృహంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా మొ క్కలు, నోటి పుస్తకాలు, పుష్పగుచ్చాలతో జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, తరలివచ్చి ప్రభుత్వవిప్, సామినేని ఉదయభానుకి వారి సతీమణి సామినేని విమలభా నుకి, వారు తనయులు యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుకి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు గజమాలలు వేసి కేకులు కట్ చేశారు.





## ఎమ్మెల్యే కొడాలి నాని స్వగృహంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

### శుభాకాంక్షలు తెలిపేందుకు వెల్లువెత్తిన అభిమానులు

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే కొడాలి నాని స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి, ఎమ్మెల్యే కొడాలి నానికి శుభాకాంక్షలు తెలిపేందుకు గుడివాడ నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు చెందిన అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వెల్లువెత్తా రు. రాజకీయ, అధికార ప్రముఖులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, గుడివాడ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కొడాలి నాని ఆయన స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. పుష్పగుచ్చాలు, జ్ఞాపికలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఆత్మీయ సత్కారం చేశారు. నూతన సంవత్సరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నాయ కులకు, అభిమానులకు తినిపించారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ



సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని, సీఎం జగన్, ప్రజానీకానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు.

## డీఐజీగా బాధ్యతలు స్వీకరించిన విశాల్ గున్ని



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ముగ్గురు సీనియర్ ఎస్.పి.లు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందినారు. ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో డిప్యూటీ పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న విశాల్ గున్ని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యం లో సోమవారం విశాల్ గున్ని వారి కార్యాలయంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలను స్వీకరిం చారు. అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటాని మర్యాదపూర్వ కంగా కలిసి మొక్కను అందించారు.

## డీజీపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీపీ





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా రాష్ట్ర డీజీపీ కార్యాలయం నందు డి.జి.పి. కె. వి.రాజేంద్రనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి "నూతన సంవత్సరం - 2024" నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్‌తో పాటు డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని, డి.జి.పి. కె. వి.రాజేంద్రనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సాయం

**గుడివాడ, మేజర్ న్యూస్:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన డీకాల జానకి కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాసటగా నిలిచింది. రెడ్ క్రాస్ కృష్ణా జిల్లా శాఖ తరపున సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, గుడివాడ సబ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ మడకా ప్రసాద్, రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు అనురాధ తదితరులు బాధిత కుటుంబానికి తాత్కాలిక నివాసం కొరకు టార్పాలిన్, వంట పాత్రలు, సబ్బులు, పేస్టులు, బ్రష్లు, కొబ్బరినూనె మొదలగు గృహావసరాల కిట్లు ఆదివారం అందజేశారు.

## లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రవాస భారతీయులు, వెల్వడం ప్రముఖులు లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మైల వరం మండలం వెల్వడంలోని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జయప్రకాష్ రెడ్డి గని ప్రత్యేకంగా కలిశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ని ఆలింగనం చేసుకొని ఆయనకు ఉన్న ప్రేమ ఆప్యాయతలను చాటారుతొలుత విద్యాప్రదాత దివంగత లకిరెడ్డి బాలిరెడ్డి చిత్రపటానికి నమస్కరించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారుఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కి జయప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్లకు టీడీపీ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రామును పార్టీ నా యకులు, కార్యకర్తలు ఆయన స్వగృహంలో సోమవారం కలిసి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో అందరికీ మంచిజరగాలని రాము ఆకాంక్షించారు. కేకుకోసి అందరికీ పంచారు.

## గుడ్ మన్ పేట వాసుల భారీ ఊరేగింపు



**గుడివాడ, మేజర్ న్యూస్:** కొత్త సంవత్సరాన్ని పురస్కరించు కుని పట్టణం లోని గుడ్ మన్ పేట వాసులు సోమవారం సాయంత్రం పెద్దయెత్తున ర్యాలీని నిర్వహించారు. జెండా కర్రలు చేతబట్టి శాంతి ర్యాలీ నిర్వహిం చారు. గుడ్ మన్ పేట నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ముబారక్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు మీదుగా మార్కెట్ సెంటర్ నుంచి నెహ్రూ చౌక్, క్లబ్ రోడ్డు గుండా సీఎస్ఐ చర్చి వరకు జరిగింది. కొత్త ఏడాదిలో క్రీస్తుయేసు అందరినీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో చల్లగా చూడాలని ఆకాంక్షలను వ్యక్తం చేశారు. ఈ శాంతి ర్యాలీలో గుడ్ మన్ పేటకు చెందిన వందలాది మంది క్రైస్తవ యువతీ, యువకులు పాల్గొన్నారు.

# విశాఖ లోయువతిపై గ్యాంగ్ రేప్ దుర్మార్గం,.!



తాడేపల్లి మేజర్ న్యూస్ : దేశానికి స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్ళు గడిచినప్పటికీ నేటికీ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కానరావడం లేదని, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు, తాడేపల్లిలో సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఆడది అర్ధరాత్రి ఒంటరిగా ఇంటికి తిరిగి వచ్చినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అన్న పూజ్య బాపూజీ మాటలు ఏమో కానీ నేడు పట్టపగలే మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆయన విమర్శించారు,ఎపి లో మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు బాగా పెరిగిపోతున్నా యన్నారు, రాష్ట్రంలో నాలుగున్నర ఏళ్లలో వైసిపి పాలనలో మహిళలపై మానభంగాలు, హత్యాచారాలు నిత్యకృతిమైపోయాయని ఆయన విమర్శించారు, సాక్షాత్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి నివసించే తాడేపల్లి లో కూత వేటు దూరంలో గత ఏడాది ఒక మహిళపై గ్యాంగ్ రేప్ జరిగిందని, మానభంగం చేసిన నిందితుడునీ పోలీసులు పట్టుకోవడంలో వైఫల్యం పొందారని, గుంటూరులో బీటెక్ విద్యార్థిని రమ్యను పట్టపగలే స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా వేడుకలు జరుగుతుంటే ఆ దళిత విద్యార్థిని కత్తితో పొడిచి చంపితే ఇంతవరకు పోలీసులు పట్టుకోలేకపోయారంటే ఏపీలో పోలీస్ వ్యవస్థ వైసిపి సర్కార్ పనితీరు ఎలా ఉందో ? అర్థం చేసుకోవచ్చున్నారని ధ్వజమెత్తారు. తాజాగా రాబోయే రోజుల్లో విశాఖ మా రాజధాని అక్కడి నుండే మా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి సిగ్గుతో తలదించుకునేలా ఆర్థిక రాజధాని విశాఖలో సభ్య సమాజం తలదించుకునేలా ఒక యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిందని ఆయన విమర్శించారు. విశాఖపట్నం సిటీలో వారం రోజుల క్రితం ఒక యువతిపై 11 మంది గ్యాంగ్ రేప్ చేశారని, ఆ యువతిని ప్రేమ పేరుతో ఒక యువకుడు నమ్మించాడని, వారం రోజుల క్రితం ఆ యువకుడు ఆమెను విశాఖపట్నం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక హెూటల్ కు తీసుకువెళ్ళి మాయమాటలు చెప్పి ఆమెను బలవంతంగా హత్యాచారం చేశాడని ఆయన విమర్శించారు. అనంతరం ఆ యువకుడు స్నేహితుని కూడా హెూటల్ కు పిలిపించి అతని ప్రోద్బలంతో ఆమెను బలవంతంగా అత్యాచారం చేసాడని ఆమె పోలీసు లకు ఫిర్యాదు చేసిందని ఆయన తెలిపారు. ప్రేమించిన ప్రియుడే ఇలా అత్యాచారం చేయడం, మరొక యువకుడితో అత్యాచారం చేయించడంతో మనస్థాపనతో ఆమె విశాఖ ఆర్కే బీచ్ కి వెళ్లి ఆవేదన చెందుతున్న సమయంలో ఒక యువకుడు ఆమెను ఓదార్పు మాటలు చెప్పి నెమ్మదిగా ఒక రూముకు తీసుకు వెళ్ళాడని అక్కడ అతను ఆమెను నిర్బంధించి అతనితోపాటు అతని స్నేహితుల మరో ఏడుగురు బలవంతంగా రెండు రోజులపాటు అత్యాచారం జరిపారని ఆయన విమర్శించారు, రాష్ట్రంలో వైసీపీ సర్కార్ దుర్మార్గ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని, గ్యాంగ్ రేప్ లు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు, వైసీపీ సర్కార్ పాలనలో మహిళలపై అత్యాచారాలు హత్యలు దాడులు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు, ఈ ఏడాది లో 18 ఏళ్ల లోపు బాలికలపై అత్యాచార కేసుల్లో ఏపీ రెండవ స్థానంలో ఉందంటే దేశంలో ఏపీ స్థానం ఎంత దిగజారిపోయిందో ? అర్థం చేసుకోవచ్చుని ఆయన తెలిపారు, 2020లో 18 ఏళ్లలోపు బాలికలపై 577లో 614 కేసులు నమోదు అయ్యాయని, 2021 లో 614 కేసులు నమోదు అయ్యాయని ఆయన విమర్శించారు, తాడేపల్లి ప్రాంతంలో గంజాయి క్రిమినల్ స్కూల్ అడ్డాగా మారిందని ఆయన విమర్శించారు, ఇంకా నమోదు కాని కేసులు వందల్లో ఉన్నాయంటే వైసిపి సర్కార్ పరిస్థితి ఎంత దారుణంగా దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చునని ఆయన ఆరోపించారు, రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ వైసిపి పాలనలో పెరుగుతున్న క్రిమినల్ కేసుల్లో, మహిళలపై అత్యాచారం జరుగుతున్న కేసుల్లో సరిగ్గా విచారణ జరపడం లేదని, నిందితులకు శిక్షలు కూడా పడటం లేదని పాతర్ల ఆరోపించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అత్యాచార కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, మహిళల మాన ప్రాణాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పాతర్ల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : సంఘం డైలీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన స్వగృహం చింతలపూడిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు అభిమానులకు పంచిపెట్టారు. పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజ యాన్ని సాధించి అధికారం చేపట్టబోతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేయర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగర మేయర్ శివ నాగ మనోహర్ నాయుడు సోమవారం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం మేయర్ గారిని సంపత నగర్ లోని నగర పాలక సంస్థ మినిస్టిరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు కలిసి నూతన సంవత్సర కాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఉద్యోగులు అధికారులు సంయుక్తంగా పని చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ కాలండర్ ను ఆవిష్కరించారు. సదరు కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలేశ్వర రావు, శివన్నారాయణ, హాజారు వెంకటేశ్వర రావు, ఖాజావాలి, రంగా రెడ్డి, రాజేష్, శివ నానాగేశ్వర రావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి కార్యాలయం పై దాడి - 30 మందిపై కేసు నమోదు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని కార్యాలయం పై దాడికి సంబంధించి పట్టాభిపురం పోలీసులు 30 మంది యువకులపై సోమవారం కేసు నమోదు చేశారు. మంత్రి రజినీకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం బృందావన్ గార్డెన్స్ లో నూతనంగా కార్యాలయం ప్రారంభించడానికి సిద్ధం చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా కొందరు యువకులు ద్విచక్ర వాహనాలపై అటుగా వెళుతూ కార్యాలయం పై రాళ్ల దాడి చేశారు. అలాగే ఫ్లెక్సీలను చించివేశారు. అడ్డు వెళ్లిన వాచ్మెన్ చిరంజీవి అనే యువకునిపై దాడి చేశారు. పోలీసులు అడ్డుకున్న ప్రయోజనం లేకపోయింది. బాధితులు చిరంజీవి ఫిర్యాదు మేరకు పోలీసులు 30 మంది యువకులపై ప్రాథమికంగా కేసు నమోదు చేశారు. మేడ ప్రకాష్, సాధు రఘు, మద్దులూరి రామబ్రహ్మం, పోపూరి రవీంద్ర, షేక్ అబ్దుల్ సలీం, దుగ్గంపూడి చైతన్య, పాములపాటి రాంబాబు, సాయి శ్రీనివాస్ మణికంఠ, గణేష్, రేవంత్ తదితరులపై కేసు నమోదు అయింది. వారిలో కొందరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పట్టాపురం పోలీసులు తెలిపారు.

## వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి లోని ఎం టి ఎం సీ వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం నిర్వహించారు. నగర పార్టీ అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల నుండి పెద్దలు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు . ముందుగా వైయస్సార్సీపి మంగళగిరి ఇన్చార్జి గంజి చిరంజీవి వేమారెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి టౌన్ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి మునగాల మల్లేశ్వర రావు , మైనార్టీ నాయకులు ఫెరోజ్ మేక అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఏఎస్పీగా నిచికేట్ షేల్కి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు ఈస్ట్ డివిజన్ పరిధిలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఐపిఎస్ అధికారి నిచికేట్ షేల్కి ఏఎస్పీగా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు డి ఎస్ పి స్థాయిలో ఈస్ట్ డివిజన్ పరిధిలో పని చేసి ఇటీవల ఎయస్పి గా పదోన్నతి పొంది ఈస్ట్ ఏయస్పిగా బాధ్యతలు చేపట్టారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా నిచికేట్ శెల్కే ను అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజ, లా%డ% ఆర్డర్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ అదనపు ఎస్పీ కోటేశ్వరరావు, కంట్రోల్ రూం సి ఐ శివ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి రత్న స్వామి, స్పెషల్ బ్రాంచ్ సి ఐ రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ రావు, యస్పి సి సి శ్రీనివాసరావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నారై లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి ఎన్నారై మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ అవరణలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు విందును ఏర్పాటు చేశారు. ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆరంభం నుండి నేటి వరకు సంస్థ ఉన్నతి కోసం పనిచేస్తున్న 41మంది టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కటింగ్ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు ,డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ,ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్ ,డిప్యూటీ మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ కుమార్ చౌదరి ,ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్లు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.